

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified



aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్ : 0891- 2844000



20 to 26 ఫిబ్రవరి 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంచిక : 1 | సంపుటి : 3 | పేజీలు :4


# హృది నిండుగ... సైన్స్ పండగ..!



## ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఏయూలో సైన్స్ వారోత్సవాలు

### విశాఖ ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం భారత ప్రాచీన సంపద అని ఎపి.ఎస్.టి.ఎల్ . డైరెక్టర్ డాక్టర్ వై . శ్రీనివాసరావు అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అజాదికా అమృతోత్సవ్‌లో భాగంగా పైప్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొ న్న ఏపీ ఎస్.టి.ఎల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి

మిగతా 2లో



జ్యోతి ప్రజ్వలన చేసి, సైన్స్ వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసరావు, ఏయూ వీసీ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి, రెక్టార్ సమత తదితరులు









ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి, విశాఖ ఐఐఎం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. చంద్రశేఖర్ రెక్టార్, రిజిస్ట్రార్ తదితరులు

# శాస్త్రీయ ఆవిష్కరణకు ఆద్యులు భారతీయులు

### -సున్నా ఆవిష్కరణ నుంచి రామన్ ఎఫెక్ట్ వరకు మన ఆవిష్కరణలే : ఆచార్య కె.నిరంజన్



శాస్త్రీయ ఆవిష్కరణలకు ఆద్యులుగా భారతీయులు నిలుస్తారని ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకులు ఆచార్య కె.నిరంజన్ అన్నారు. శుక్రవారం ఏయూలో నిర్వహిస్తున్న సైన్స్ వారోత్సవాలలో భాగంగా భారతీయ సనాతన ఆవిష్కరణలు అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సున్నా ఆవిష్కరణ బిలియన్ ఆల్‌జీబ్రాకు, నేడు మనం వినియోగి స్తున్న కంప్యూటర్ల ఆవిర్భావానికి కారణ మన్నారు. మనం నిత్యం వినియోగిస్తున్న యూఎస్‌బి ఆవిష్కర్త భారతీ యుడేనన్నారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసి ఆరోగ్యాన్ని

మిగతా 2లో

# ఆంధ్రాయూనివర్శిటి సాయుధ దళాల మధ్య అవగాహన ఒప్పందం



ఏయూ న్యూస్, ఫిబ్రవరి : ఆంధ్రాయూనివర్శిటికి సాయుధ దళాల మధ్య ఫిబ్రవరి 23న ఏయూ పరిపాలన విభాగంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి. రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ లు సాయుధ దళాల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం సంతకాలు చేసుకున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం మూడు ఎంఓయు లు డైరెక్టర్ సైనిక్ వెల్ఫేర్ విభాగం, రాజ్య సైనిక్ బోర్డు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అకాడమిక్ ఎక్స్ లెన్స్ ఆఫ్ వి.వి. రెడ్డి ఎక్స్ సర్వీస్ మెన్‌లపై ఒప్పందాలు

మిగతా 2లో

# నీటి వనరుల నిర్వహణకు సాంకేతిక తోడ్పాటు అవసరం



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** నీటి వనరుల నిర్వహణలో సాంకతేకత తోడ్పాటు ఎంతో ఉపయుక్తంగా

మిగతా 2లో

# ఏయూను సందర్శించిన ఎ.పి హైకోర్టు జడ్జి జస్టిస్ బి . కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి. కృష్ణమోహన్ ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. న్యాయకళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ న్యాయ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలున్నాయని తెలిపారు. ప్రతీ వ్యక్తికి న్యాయ విద్య వలన ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. ఈసందర్భంగా జస్టిస్ కృష్ణమోహన్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని కలిసి న్యాయ విద్యపై చర్చిం చారు. అనంతరం ఏయూ ప్రచురణ చేసిన ఏయూ లుక్స్ పత్రికను జస్టిస్ కృష్ణమోహన్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి హరనాథ్ శర్మ. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## హృది నిండుగ... సైన్స్ పండగ..!

▶▶ మొదటి పేజీ తరువాయి

ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏయూలోని ఫార్మసీ కళాశాలలో ఆచార్య వి.సుబ్బారావు ఆడిటోరింలో ఈ నెల 22 నుండి 28 వరకూ నిర్వహిస్తున్నారు. ప్రారంబోత్సవ సభలో డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మన దేశంలో కొన్ని వందల సంవత్సరాలకు పూర్వమే శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెంది ఉందని, దానికి ఉదాహరణగా నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాలు విలుస్తాయన్నారు. ఈ పైన్స్ వారోత్సవాలు విద్యార్థులకు ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి వంద మీటర్ల పరుగుపందెంలో విజయం సాధించాలంటే అతను తన 7వ సంవత్సరం మంచి 22 సంవత్స రాలకు చేరి విజయం సాదించే క్షణం వరకు అతమ చేసే పనిలో ఎతో సైన్స్ దాగి ఉటుందని, ఈ విషయాన్ని ఎవరూ గుర్తించడం లేదన్నారు. ఈ విశయంపై టెలిమెట్రిక్ పైప్స్ ద్వారా సుమారు నాలుగు వందల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. సైన్స్ అభివృద్ధి చెందే తరుణంలో ప్రకృతికి నష్టం కలగకూడదని మన పూర్వీకులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అప్పట్లో అనేక నిర్మాణాలను చేపట్టారన్నారు. విద్యార్థులు పుస్తకాలు చదవడం ముఖ్యంగా అలవాటు చేసుకోవాలని సొంత భాషలో పుస్తక పఠనానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శాస్త్ర సాంకేతిక విషయాలపై విద్యార్థి దశమంచి ఆగాహన పెంచుకోవాలని సూచించారు. సైన్స్ అనేది వ్యక్తిగత సామాజిక పురోగతికి ఎలా ఉపకరిస్తుందో సమయానుసారం పరిశోధిస్తూ ఉండాలని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఐఐఎం విశాఖపట్నం డైరెక్టర్ ఆచార్య ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది దేశ పురోభివృద్ధికి ముఖ్యకారణంగా విలిచే సైన్స్ అండ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టారని, ఇది శుభపరిణామమన్నారు . విద్యార్థుల్లో రాష్ట్ర విజ్ఞానం పట్ల ఉత్సుకతమ పెంపొందించే విధంగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. సమాజంలో ఉన్న సమస్యలు కొన్ని చిన్న చిన్ననే అయినా వాటిని శాస్త్రీయంగా ఏ విధంగా పరిష్కరించాలో చూడగలగాల ని పేర్కొన్నారు. ఎకనామి, ఎన్విరాన్మెంట్, ఎనర్జీ, సింపతి, ఈక్విటీలను శాస్త్రీయతతో పోల్చి విశదీకరించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్యపి.వి.జి.డి. ప్రసాద రెడ్డి మాట్లా డుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచిన సందర్భంగా "విజ్ఞాన్ సర్వత్ర పూజితే" అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ సైన్స్ వారోత్సవాలు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. భారత దేశంలో పూర్వ కాలం నుంచి సైన్స్ అవగాహన అసక్తి ఉండేదని, దీని కారణంగా మూఢనమ్మకాలను తరిమి కొట్టగలిగామని పేర్కన్నారు. శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం ఏ కాలంలో ఏ విధం గా ఉపయోగపడుతుందో చెప్పలేమని కాలానుగుణంగా ఈ విజ్ఞానం అభివృద్ధి చెందాలన్నారు. డిఆర్డిఓ ఎన్ఎఎన్ఎల్ అగ్రికల్చర్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిఆర్డి, ఎన్ఎఎన్ఎల్, అనేక సాంకేతిక పరిజ్ఞాన సంపద సాయంతో మన దేశం ముందుకు వెళుతుందన్నారు. ఫ్రెండ్షిప్ ఎడ్యుకేషన్ అన్న అంశాన్ని అందరికి చేరువ చేస్తూ, అనేక పరిశోధనా కేంద్రాలు, సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం యువత ఇటువంటి గొప్ప విషయాలను అవ గతం చేసుకుంటూ భారత దేశాన్ని మరింత ముందుకు నడిపించే విధంగా పనిచేయాలన్నారు. సైన్స్తో మన జీవితం ముడిపడి ఉందన్నారు. అదే విధంగా సైన్స్ వారోత్సవాల్లో భాగంగా వారం పాటు జరిగే కార్యక్రమాలు వివరించారు. 97 సంవత్సరాల ఆంధ్రాయూనివర్శిటీలో అనేక సైన్స్ విభాగాలు ఉన్నాయని. అవేక పరిశోధనలు జరుపుతూ దేశాభివృద్ధికి ఎంతగానో ఉపకరిస్తున్నామన్నారు. టివెల్వెవ్ సభా హాల్లో పరిశ్రమల ఎక్స్పో, ఫిజిక్స్ విభాగంలో పుస్తక ప్రదర్శన, కెమిస్ట్రీ లో వైజ్ఞానిక చలన చిత్రాల ప్రదర్శన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్, కార్యక్రమ కన్వీనర్ ఆచార్య కె. శ్రీనివాసరావు, కో కన్వీపర్ ఆచార్య వై. రాజేంద్రప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య కె.శివయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఆచార్య శోభశ్రీ, డాక్టర్ క్రిషమంతి పవార్, వివిధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, డైరెక్టర్లు, డీన్ల ఆచార్యులు విద్యార్థులు పెరిశోధకులు అధికారులు పాల్గొన్నారు.



ఫిజిక్స్ విభాగంలో ఏర్పాటు చేసిన స్పేస్ వీల్ ఎంతో ఆకట్టుకుంది. ఇస్రో ఏర్పాటు చేసిన ప్రదర్శన విద్యార్థులకు ఎంతో అవసరం. స్వయంగా ఇస్రో రాకెట్ లాంచ్ చేయడం ఉపగ్రహాలు నమూనాలు బాగున్నాయి.

**– హారిక, శ్రీముఖ స్కూల్**



సైన్స్ వారోత్సవాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. ఏయూలో ఇటువంటి కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఫిజిక్స్ విభాగంలో పుస్తక ప్రదర్శన బాగుంది. ఇంతకు ముందెప్పుడూ చూడని పుస్తకాలు చూశాం.

**–షణ్ముఖ, చలపతి పబ్లిక్ స్కూల్**



సైన్స్ వారోత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. గాజులపెంకులపై నడవడం, మేకులపై నిలబడడం వంటివి సైన్స్ ద్వారా సాధ్యమవు తాయని తెలుసుకున్నాం.

**–గ్రేస్ మేరీ, విశాఖ వుమెన్స్ కాలేజి.**



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శన వలన ఎంతో నేర్చుకున్నాం. సీ ఫుడ్ గ్యాలరీ బాగా ఆకట్టుకుంది. ఎనాలిటికల్ సోల్యూషన్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ గురించి తెలుసుకున్నాం. సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ గురించి తెలుసుకున్నాం.

**–ఎం.దివ్య, మైక్రోబయాలజీ, ఏయూ**



సైన్స్ వారోత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. ఆర్.ఐ.ఎన్.ఐ.ఎల్, వైజాగ్ స్టీల్స్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. వారు తయారు చేసే ప్రొడక్ట్స్ వైర్, కోయిల్ తయారీ, ఐరన్ బార్ తయారీపై తెలుసుకున్నాను.

**–జి.ప్రియదర్శిని, ఏయూ**



ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఒక ఎక్స్పీరియన్స్గా నిలిచింది. ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులకు చాలా అవసరం. నూతన టెక్నాలజీ గురించి చాలా విషయాలు తెలుసుకున్నాం.

**–బి.వైష్ణవి, సెంట్ జోషెఫ్ కళాశాల**



సైన్స్ వారోత్సవాల్లో నెడ్క్యాప్ వారు ఏర్పాటు చేసిన ప్రదర్శన చాలా బాగుంది. సోలార్ సిస్టమ్ గురించి తెలుసుకున్నాను. గాలి మరలు, సోలార్ ద్వారా పనిచేసి, విద్యుత్ పరికరాల గురించి తెలుసుకున్నాం.

**–బి.నవ్య,**



ఏయూలో నిర్వహించిన సైన్స్ వారోత్సవాల్లో భాగంగా నేను ఫార్మాసూటికల్ విభాగం సందర్శించి చాలా విషయాలు తెలుసుకున్నాను. అదే విధంగా ఎన్.ఎస్.టి.ఎల్ గురించి, నేవీ అధికారులు ఏర్పాటు చేసిన ప్రదర్శన ద్వారా ఎన్నో ఆసక్తి కర విషయాలు తెలుసుకున్నాం.

**– హర్షిణి, విశాఖ వుమెన్స్ కాలేజి,**

## ఆంధ్రాయూనివర్శిటి సాయుధ దళాల మధ్య....

▶▶ మొదటి పేజీ తరువాయి

కుదుర్చుకున్నారు. సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ – – పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి ని అభినందించారు . మాజీ సైనికులకు ట్రేడ్ డిప్లమాను ప్రదానం చేయడానికి . ఎమ్ ఓయు పై సంతకాలు చేసినట్లు తెలిపారు . ఆర్మీ సైనికులకు ఎలక్ట్రికల్ , మెకానికల్ , సివిల్ పీజీ డిప్లొమా హెచ్ఆర్ మేనేజ్ మెంట్ . పీజీ డిప్లొమా డిఫెన్స్ స్ట్రాటజిక్ స్టడీస్ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ రెండేళ్ల ప్రోగ్రా , రెండేళ్ల పేజి డిగ్రీ , పిహెచ్ డీ ప్రోగ్రాం చేసే విధంగా ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో అకడామిక్ అడ్వైజర్ డాక్టర్ ఉజ్వల కుమార్ ఘటర్, డిఫెన్స్ జెఇఆర్పి కల్నల్ భాషా, కెప్టెన్ సత్యప్రసాద్ . తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరుల నిర్వహణకు సాంకేతిక తోడ్పాటు అవసరం

▶▶ మొదటి పేజీ తరువాయి

నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 25న ఏయూ జియోఫిజిక్స్ విభా గంలో నిర్వహిస్తున్న 'చేంజింగ్ క్లైమేట్ అండ్ ఎక్స్ట్రీమ్ హైడ్రాలాజికల్ ఈవెంట్స్' సదస్సును ఆయన వర్చువల్ విధానం లో ప్రారంభించారు. అనం తరం మాట్లాడుతూ సమీకృత నీటి యాజమాన్య నిర్వ హణకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐసిటి, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వంటి సాంకేతికతలను మిళితం చేస్తూ పనిచేయాలన్నారు. భారత దేశం వ్యవసాయ ఆధారిత దేశమని, ఇక్కడ నీటి వనరులుఅధికంగా అవసరం ఏర్పడతాయన్నారు. భవిష్యత్ను దృష్టిలో ఉంచుకుని సమర్ధవంతంగా నీటి నిర్వహణ చేయడం, వ్యర్ధజలాలను సైతం శుద్ధి చేసి పునర్వినియోగం చేయడం ఎంతో అవసరమన్నారు. సిఎస్ఐఆర్–ఎన్జిఆర్ఐ హైదరాబాద్ సంచా లకులు డాక్టర్ వి.ఎం తివారి మాట్లాడుతూ తుఫాను లు, కరువు, వర్షపాతం తెలిపే హైడ్రోలాజికల్ సమాచారాన్ని మరింత ఖచ్చితంగా, సమర్ధవంతంగా అందించడం అవసరమన్నారు. దేశ జీడీపీలో 16 శాతం వ్యవసాయ రంగం నుంచి వస్తోందని, దీనికి తగిన నీటి వనరులు అందించడం ఎంతో అవసరమన్నారు. సముద్రమట్టం ఒక సెంటీమీటరు పెరిగినా కిలోమీటర్ల మేర సముద్ర జలాలు తీర ప్రాంత భూభాగంలోనికి చొచ్చుకురావడం జరుగుతుందన్నారు. 2040 నాటికి దేశంలోని 40 శాతం జనాభాకు నాణ్యమైన త్రాగునీరు లభించని పరిస్థితి ఎదురవుతుందని గణాంకాలు తెలియజేస్తున్నాయని, ఇవి ఎంతో ప్రభావాన్ని చూపుతాయన్నారు.

కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ హైడ్రాలసిస్ ఆఫ్ ఇండియా అద్యక్షులు ఆచార్య రాజేంద్ర ప్రసాద్, సదస్సు కన్వీనర్ ఆచార్య సి.వి నాయుడు, ఆచార్య ఎన్.వి.బి.ఎస్.ఎస్ ప్రసాద్, ఆచార్య రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆవిష్కరణకు ఆద్యులు భారతీయులు



▶▶ మొదటి పేజీ తరువాయి

అందిస్తున్న ఘతన మన దేశానికే దక్కుతుందన్నారు. మార్కోనీ కంటే ముందుగానే రేడియో తరంగాల గురించి జగదీష్ చంద్రబోస్ నిరూపించారన్నారు. శస్త్రచికిత్సలు, కేటరాక్ట్ ఆపరేషన్లను సుశ్రుతుడు చేసి చూపారన్నారు. శాస్త్రీయ విజ్ఞానాన్ని సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు.రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ఎన్నో నూతన ఆవిష్కరణలకు నాందిగా నిలచిందన్నారు. మెడికల్ జెనిటిక్స్ అంశంపై డాక్టర్ అశ్విన్ దళాల్ ప్రసంగించారు. ప్రాచీన భారతీయ ఆయుర్వేవ వైద్యం వ్యక్తిని అనుసరించి వైద్యం చేసేవారన్నారు. నేటి ఆధునిక వైద్య విధానం ప్రతీ వ్యక్తికి ఒకే విధమైన ఔషధాన్ని ఇస్తోందని, ఇది ఎంతమాత్రం సరికాదన్నారు. భవిష్యత్తులో ప్రతీ వ్యక్తికి జీన్ సీక్వెన్సింగ్, ప్రోటీన్స్, మెటబాలిక్ డేటాతో కూడిన ఒక చిప్ రూపంలో సమాచారాన్ని పొందే అవకాశం కలుగుతుందన్నారు. దీని ఆధారంగా ఔషధాలు, చికిత్స అందించడం సాధ్య పడుతుందన్నారు. పర్సనలైజ్డ్ మెడిసిన్ దిశగా ఆధునిక వైద్య విధానం నడుస్తోందన్నారు. కోవిడ్ వైరస్ను గుర్తించడం, పరీక్షించే విధానాలు, తీవ్రత తదితర అంశాలపై విద్యార్థులకు వర్చువల్ విధానంలో అవగాహన కల్పించారు. ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య కె.వి రమణ మూర్తి, ఆచార్య జి.గిరిజా శంకర్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఏయూలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను పెద్దసంఖ్యలో నగరానికి చెందిన పాఠశాలల విద్యార్థులు సందర్శించారు.



# వీసీతో ఎన్టీపీసీ జనరల్ మేనేజర్ బేటీ



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఎన్టీపీసీ జనరల్ మేనేజర్ గిరీష్ చంద్ర చౌక్సే ఈ నెల 23న ఏయూను సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డితో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఏయూ ప్రగతి, పరిశోధనలు , తదితర వివరాలను గిరిష్ చంద్రకు వివరించారు . అనంతరం గిరీష్ చంద్రకు వీసీ ప్రసాద్రెడ్డి ఏయూ జ్ఞాపికను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, రీసెర్చ్ డవలప్ మెంట్ డీన్ ఆచార్య కె. బసవయ్య. స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్ . విజయమోహన్ , వర్సిటీ ఆచార్యులు , ఎన్టీపిసి అధికారులు పాల్గొన్నారు .

ఎపిపిఎస్సి గ్రూప్ 4 ప్రవేశ పరీక్షకు

# ఫ్రీ కోచింగ్ ఏర్పాటు చేయాలి

## ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డికి విద్యార్థులు వినతి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఏ.పి.పి.ఎస్.సి. గ్రూప్ 4 ప్రవేశ పరీక్షకు ప్రిపేర్ అయ్యేందుకు వర్సిటీ నుంచి ఫ్రీ కోచింగ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వివిధ విభాగాల్లో చదువుతున్న ఆర్.శిరీష, ఎస్ దివ్య. పి మేఘన, లావణ్య, ఎం.భవాని, పి. రామ, పి.దీపిక. వి. భారవి. సి. శివకుమారి తదితరులు మాట్లాడుతూ తామంతా వివిధ విభాగాల్లో చదువుతున్నామని, తాము ఏ.పి.పి.ఎస్.సి. పోటీ పరీక్షలకు హాజరు కావాలని ఆసక్తితో ఉన్నామని, తమకు ఉచితంగా కోచింగ్ ఏర్పాటు చేయాలని వీసీని కోరారు.

# మంత్రి గౌతం రెడ్డి మృతి ఏయూ వీసీ సంతాపం



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి అకాలమృతి పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సంతాపం తెలిపారు. ఆయన హఠాస్మరణం తమను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయనతో ఉన్న అనుబంధం ఎంతో బలీయ మైనదని వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ మెషీన్ లెర్నింగ్ కేంద్రం ఏర్పాటులో గౌతం రెడ్డి ప్రముఖ పాత్ర వహించడమే కాక కేంద్రం ప్రారంభంలో కూడా పాల్గొన్నారన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో నైపుణ్య అభివృద్ధికి ఆరు రాష్ట్రాల నుంచి నైపుణ్య శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు ఆయన తోడ్పాటు అందించారన్నారు. ఆయన మృతి రాష్ట్రానికి తీరని లోటుగా పేర్కొన్నారు.

# ఐఎంఎస్ఇలో కోవిడ్ అవగాహన



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఐఎంఎస్ఇ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య శోభశ్రీ ఆధ్వర్యంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం కోవిడ్ అవగాహన కార్యక్రమం ఫిబ్రవరి 22న జరిగింది. ఈసందర్భంగా ఏయూ ఇసి మెంబర్, ఐఎంఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య శోభశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం కోవిడ్ పై మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఆర్ ప్రశన్న, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, బిఇడి విద్యార్థులు పాల్గొన్నారు .

# అమ్మభాష అమృతం వంటింది

## ఆంధ్ర విశ్వకళా పరిషత్ తెలుగు విభాగంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగం లో ఈ నెల 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన ఆచార్య ఎలవర్తి విశ్వ నాథరెడ్డి మాట్లాడుతూ మాతృభాష ప్రాముఖ్యతను వివరించారు. ఇతర భాషా పదాలు తగ్గించి సాధ్యమై నంత వరకు తెలుగు భాషా పదాలే మాట్లాడాలని చెప్పారు. గౌరవ అతిథిగా హాజరైన ఆచార్య యోహాన్‌బాబు మాట్లా డుతూ తెలుగు భాష పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వం తరహాలో కృషి చేయాలని సూచించారు. తెలుగు శాఖ అధ్యక్షులు ఉపన్యాసంలో తెలుగు సాహితీ మధురిమల గురించి వివరించారు. ఈ సభలో ఆచార్య అయ్యంగారి సీతారత్నం, శ్రీ యోగి వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ రత్న శేఖర్, లావణ్య డాక్టర్ ఈశ్వరమ్మ అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు, సాహితీ క్విజ్, ఉపన్యాసం తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు విశిష్టఅతిథి ఆచార్య విశ్వనాథరెడ్డి రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు పాటలు, పద్యాలు, ఉపన్యాసాలతో తెలుగు తల్లికి నీరాజనాలు అందించారు.

# ఏయూ దూరవిద్యలో ఐసిఐసిఐ నూతన శాఖ ప్రారంభం



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రం ప్రాంగణంలో ఐసిఐసిఐ నూతన శాఖను ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు . అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు ఐసీఐసీఐ శాఖ ఏర్పాటు చేయడం వలన ప్రయోజనం కల్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్, దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ ఆచార్య కె. విశ్వేశ్వరరావు, ఐసిఐసిఐ బ్యాంక్ ఎఇ శాఖ మేనేజర్ కె. శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి

## ఏయూ రిసిస్ట్రార్ వి. కృష్ణమోహన్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్ అన్నారు. ఈ నెల 24న ఏయూలో నిర్వహించిన విద్యా ప్రణాళిక చట్రం సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రశంగించారు. పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా వారు ఉపాధి పొందడానికి మార్గనిర్దేకత్వం అవుతుందన్నారు. విశాఖ డిఇఓ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ కల్గిన విద్యను అందించాలని, ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలన్నారు. పాడేరు డి.ఇ.ఓ రమేష్ మాట్లాడుతూ నిరంతరంగా ప్రణాళికలు, ఉపాధ్యాయుని సామర్థ్యాలపై వారి నియామకాలపై మరిన్ని చర్చలు జరిపి సమర్థవంతమైన డాక్యుమెంట్ తయారు చేయాలన్నారు . పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగేశ్వరరావు మాట్లాడుతూ పెద్దల ఆశలు తీర్చడం కోసం పిల్లలు పడుతున్న బాధలు వర్ణానాతీతమన్నారు. అందుకోసం ప్రత్యేక సిలబస్ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యు మాణిక్యం నాయుడు. గౌరీ శంకరరావు, డీన్ సి.డి.సి. ఎస్. సత్యనారాయణ, వివిధ హెూదాల్లో పనిచేస్తున్న డైట్ ఉపన్యాసకులు సిబ్బంది పాల్గొన్నారు .

కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్

# సీఎస్ అండ్ ఎస్ఈ వెబినార్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. ఏ.ఐ.సి. టి.ఇ, సి.టి.ఇ. సహకారంతో నిర్వహించిన ఈ వెబినార్‌లో సైబర్ పీస్ ఫౌండేషన్ నుండి కెపాసిటీ బిల్డింగ్ ఇనిషియేటివ్స్ హెడ్ డా.రక్షిత్ టాండన్ వక్తగా వ్యవహరిం చారు. చీఫ్ కోఆర్డినేటివ్ ఆఫీసర్ ఏ.ఐ.టి.టీ.ఈ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ సెక్యూరిటీలో నైపుణ్యం అనేది ఇంటర్నెట్ మరియు ఏదైనా ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉపయోగించే ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ పిన్సిపాల్ ప్రొఫెసర్ పేరి శ్రీనివాసరావు, కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.వల్లి కుమారి, మాట్లాడుతూ ఈ వెబినార్‌లో 1700 మంది అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రొ. కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కుమార్ రాజా పేరుతో

# చైర్ ప్రొఫెసర్ షిప్ ఏర్పాటు




**ఏయూ న్యూస్ ఫిబ్రవరి :** అకడమిక్ సెనేట్ సభ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ కె. కుమార్ రాజా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతిష్ఠాత్మకమైన చైర్ ప్రొఫెసర్‌షిప్ ఏర్పాటుకు ముందుకు వచ్చారు. డాక్టర్ కె. కుమార్‌రాజా పేరుతో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులకు సంసి ద్ధతను వ్యక్తం చేశారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఉన్నత విద్యను అభ్య సించి, అత్యున్నత స్థానానికి ఎదిగి మాతృ సంస్థను మరచిపోకుండా సేవ చేయడానికి ముందుకు వచ్చిన డాక్టర్ కుమార్‌రాజాను ఏయూ వీసి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి అభినందించారు. ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్‌లో ఏర్పాటు చేస్తున్న చైర్ ప్రొఫెసర్‌షిప్ భవిష్యత్ తరాలను మార్గనిర్దేశం చేయడానికి, వారిని సమున్నతంగా తీర్చిదిద్దడానికి ఉపకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో

# మనోజ్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో మనోజ్‌కు పిహెచ్‌డీ అవార్డు లభించింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్యులు డాక్టర్ పి.వి. శ్రీదేవి పర్యవేక్షణలో డిజైన్ ఆఫ్ హై పెర్ఫార్మెన్స్ ఎస్ రామ్ బేస్డ్ కేష్ మెమరీ ఫర్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్ అప్లికేషన్స్ అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.

# ప్రొఫెషనల్ పరీక్ష షెడ్యూలు విడుదల

**ఏయూ న్యూస్ ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం పోస్ట్ గ్రాడ్యుయేట్, ప్రొఫెషనల్ పరీక్షల షెడ్యూల్‌ను ఏయూ దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య కె. విశ్వేశ్వరరావు విడుదల చేశారు. ఎం .ఎస్సి పరీక్ష సైకాలజీ. ప్రథమ, ద్వితీయ సంవత్సరం తేదీలు తర్వాత ప్రకటించనున్నామన్నారు. మిగతా పరీక్షల తేదీలు ఖరారు చేశామన్నారు. అభ్యర్థులు మార్చి 11 వ తేదీ లోగా ఎటువంటి ఆపరాద రుశుం లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు సమయం ఉందన్నారు. రూ.500 అపరాధ రుసుముతో మార్చి 11 నుండి 16 వరకూ సమయం ఉందన్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు మార్చి 23 నుంచి జరుగుతాయన్నారు. నిర్ణయించిన తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, అదే విధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 23 నుండి మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకూ జరుగుతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఆంధ్రాయూనివర్శిటీ.ఎడ్యు.ఇన్ నుంచి దరఖాస్తులు పొందవచ్చున్నారు. ఇతర వివరాలకు 77022 57813, 0891-2844164, 2754966 నెంబరుకు ఫోను చేసి వివరాలు పొందవచ్చున్నారు.

# విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంపొందించుకోవాలి

## సైన్స్ వారోత్సవాలను సద్వినియోగం చేసుకోండి

## ఏయూ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** విద్యార్థులను సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా సైన్స్ వారోత్సవాలు నిలవనున్నాయని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.టి ప్రసాద రెడ్డి అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు అయిన సందర్భంగా కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న అజారికా అమృతోత్సవ్ లో భాగంగా నిర్వహిస్తున్న సైన్స్ వారోత్సవలో ఈ నెల 24 వ ఫిజిక్స్ విభాగులో ఏర్పాటు చేసిన స్పేస్ ఆఫ్ వీల్ ఆయన ప్రారంభించారు . ఇస్రో ప్రయోగాలు , అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ప్రగతిని తెలియజేసే విధంగా ప్రత్యేకంగా తయారు చేసిన నమూనాలను తెలిపారు. భారతీయ అంతరిక్ష పరిశోధనలు సాధిస్తున్న ప్రగతిని ఆసక్తిగా తిలకించారు. ఇస్రో శాస్త్రవేత్త జి.రమేష్ బాబు ప్రత్యక్షంగా ప్రయోగశాలలో ఏర్పాటు చేసిన నమూనాలని, వారి ప్రత్యేకతలు , ప్రాధాన్యతలను వీని ప్రసాద రెడ్డికి వివరించారు . అనంతరం ఏపీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అతరిక్ష విజ్ఞాపం. శాస్త్రం పై అవగాహన కల్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు . యువతలో ఉత్సుకత పెంపొదించే విధంగా ఈ ప్రయోగశాల నమూనాలు నిలవనున్నాయన్నారు . రెండు రోజుల పాటు దీనిని ఏయూ భౌతిక శాస్త్ర విభాగం వద్ద ప్రదర్శనకు ఉంచుతామని , నగర ప్రజలు , విద్యార్థులు పెద్దసంఖ్యలో విచ్చేసి వీటిని సందర్శించాలని సూచించారు. ఇస్రో శాస్త్రవేత్త జి.రమేష్ బాబు మాట్లాడుతూ అంతరిక్షం ఎప్పుడూ ఆసక్తిని ప్రశ్నలను రేకెత్తించే రంగంగా నిలయురన్నారు . సామాన్య ప్రజలకు అంతరిక్ష రంగం ఏ విధంగా ఉపయుక్తంగా నిలుస్తోందనే విషయం వివరించడం జరిగిందన్నారు . ఇటువంటి కార్యక్రమాం వలన వారిలో ఇలమైన ఆకాంక్షలు, లక్ష్యాలు ఏర్పడతాయన్నారు . భవిష్యత్ స్పేస్ సైంటిస్టులను తీర్చిదిచ్చే వేదికగా ఈ ఎగ్జిషన్ నిలుస్తుందన్నారు . శాస్త్ర సాంకేతిక



విజ్ఞానం భారత దేశ అభివృద్ధికి ఉపకరిస్తున్న విధానం తెలిపే విధంగా ప్రదర్శన నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. ద్రవమోహవ్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై. రాజేంద్ర ప్రసాద్, డీన్ ఆచార్య కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు. అంతరిక్షంలో మరింత ప్రగతి సాధించాలి. సైన్స్ వారోత్సవాలలో భాగంగా ఉదయు ఫార్మశీ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక ప్రసంగాలలో భాగంగా ఇస్రో. శాస్త్రవేత్త ఎస్ఎంపిపి విభాగం డీన్ జనరల్ మేనేజర్ జి.రమేష్ బాబు పాల్గొని ప్రసంగించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు భారతీయం అంతరిక్ష పరిశోధనలు ప్రగతి , నూతన పోకడలు తదితర అంశాలను వివరించారు . గగన యాన్, చంద్రయాన్ ప్రాజెక్టుల నిర్వహణ , విఎఫ్ఎల్ , జిఎస్-ఎల్ 36 ప్రయోగం, అంతరిక్షంలోనికి శాటిలైట్లను వంపే క్రములో తీసుకునే చర్యలు వివరించారు. ఇస్రో చేపట్టే పరిశోధనలు , వారికైదీని ప్రయోగంలో ఉన్న సాంకేతికతలను విద్యార్థులకు మూడు రీతుల్లో వివరించారు. అంతరిక్ష రంగంలో మరింత ప్రగతిని సాధించే దిశగా పనిచేయాలని సూచించారు . అనంతరం ఏయూ మెటీరియాలజీ ఓషనోగ్రఫీ విభాగం ఆచార్యులు ఓ.ఎస్.ఆర్.యు. రామకుమార్ శాస్త్ర సాంకేతిక రంగాలలో మాతవ ఆవిష్కరణలు అంశంపై ప్రసం గించారు.



కార్యక్రమంలో వర్సిటీ ఆచా ర్యులు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నగర ప్రజలకు ఉచిత ప్రవేశం :** సైన్స్ వారోత్స వాలలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనలను నగర విద్యార్థులకు, యువతకు, ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు రిజిస్ట్రార్. ఆచార్య వి. క్రిష్ణమోహన్ తెలిపారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు వీటిని సందర్శించి ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. అరుదైన వేదికగా నిలుస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతీ విద్యార్ధి భాగం కావాలని కోరారు .

# ఏయూ పురుషుల ఆర్చరి క్రీడాకారులు ఎంపిక

## అభినందించిన ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రకర్మార్కర్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్చరీ పురుషుల జట్టు ఎంపిక జరిగింది. ఆల్ ఇండియా యూనివర్శిటీ ఆర్చరీ పోటీలు ఈనెల 24 నుంచి 28 వరకూ చండీఘర్, మెహలీలో జరుగనున్నాయి. ఈసందర్భంగా ఆర్చరీ జట్టును ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యావిభాగం డెరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, గాయత్రి కళాశాల పిడి కిశోర్, కోచ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** క్రీడల్లో పాల్గొనడం వలన స్నేహభావం పెంపొందుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. ఫిబ్రవరి 23న ఏయూ వ్యాయామ విద్యావిభాగం క్రీడా మైదానంలో ఏయూ ఎంబిఎ మేనేజ్ మెంట్ విద్యార్థుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా పాలోని ప్రారంభించారు . అనంతరం మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వలన విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి కల్గుతుందన్నారు . యూనివర్శిటీలో ఉన్న వివిధ విభాగాలు నుంచి 50 క్రికెట్ జట్లు పాల్గొనడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమోహన్ , ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి . ఎంబిఎ విభాగం . హెడ్ ఆచార్య విశ్వనాథం , డాక్టర్ వి.ఎస్ . కృష్ణ, గౌరవ లైబ్రరీయన్ ఆచార్య వెంకటేశ్వర్లు , డీన్ ఎకడమిక్ ఎఫైర్స్ ఆచార్య ఎన్ . కిశోరబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఏయూ మహిళల బాల్ బ్యాడ్మింటెన్ జట్టు ఎంపిక

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆల్ ఇండియా యూనివర్శిటీ బాల్ బ్యాడ్మింటెన్ పోటీలకు వెళ్లే ఏయూ మహిళా బాల్ బ్యాడ్మింటెన్ జట్టు ఎంపిక జరిగింది. . ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి బాల్ బ్యాడ్మింటె మహిళా క్రీడాకారులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, క్రీడాకారులు ప్రతిభ సాదించి మంచి ఉద్యోగాలు పొందవచ్చన్నారు. ప్రభుత్వం ప్రతిభ గల క్రీడాకారులకు ఉద్యోగాల్లో క్రీడా కోటా పెంచిందన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 21 వరకూ ఎస్.ఆర్.ఎం యూనివర్శిటిలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలకు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌లో ఏయూ జట్టు ఈనెల 20న బాల్ బ్యాడ్మింటెన్ మ్యాచ్ ఆడనున్నారన్నారని తెలిపారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, డాక్టర్ కృష్ణారెడ్డి, సమతా కళాశాల పిడి వెంకటేశ్వర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.




# సాంకేతిక అభివృద్ధికి మహనీయుల కృషే కారణం




సైన్స్‌వారోత్సవాల్లో ప్రసంగం అనంతరం డైరెక్టర్ ఆచార్య ప్రసాద్‌ని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్



సైన్స్‌వారోత్సవాల్లో పాల్గొన్న ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు

## ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** మోక్షగుండం విశ్వేశ్వరయ్య , సి.వి. రామన్, అబ్దుల్ కలాంలు జాతికి గర్వించ దగ్గ మహానీయులని విశాఖ ఐ.ఐ.పి.ఇ డైరెక్టర్ ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ అన్నారు. ఈ నెల 23న ఏయూ ఫ్రార్మశీ కళాశాలలో సైన్స్ వారోత్సవాలలో రెండవ రోజు విశిష్ట ఉపన్యాసంలో శాస్త్ర వేత్తల జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శాస్త్ర వేత్తలుగా, ఇంజనీర్లుగా తయారవ్వాలన్నారు. ఆయన మానవ ప్రగతికి ఇంజినీరింగ్ రంగానికి ఎంతో ప్రాధాన్యత కల్పించారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి కొండపైకి మార్గం వేసిన వారు విశ్వేశ్వరయ్య అని తెలిపారు . సైన్సు ప్రాధాన్యత గురించి చెప్పాలంటే 1918 లో ఫ్లూ జ్వరం వస్తే కోట్ల మంది ప్రపంచ వాప్తంగా మృతి చెందారని , సైన్స్ అభివృద్ధి సాధించడం వలన కరోనా మహామ్మారి వస్తే, అతి తక్కువ ప్రాణనష్టంతో అనతి కాలంలోనే తరిమి కొట్టారన్నారు. శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి సాధించడం వలన ప్రజలకు అనేక సౌకర్యాలు వచ్చాయన్నారు. సి.వి. రామన్ భౌతిక శాస్త్రవేత్త గా రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టారన్నారు . ఆయన పరిశోధన ఫలితాన్ని దృవపర్చిన నేపథ్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న నిర్వహించుకుంటున్నామన్నారు . జగదీష్ చంద్రబోష్ కూడా మొక్కల్లో జీవం ఉందని, రేడియో తరంగాలు మొక్కలు ద్వారా ప్రభావితం చేయవచ్చని తెలిపారన్నారు . ఎపిజె అబ్దుల్ కలామ్ శాస్త్రవేత్త అయినప్పటికి ఆయన భారత రాష్ట్రపతిగా పనిచేసి పరిపాలనలో చక్కని అవగాహన ఉన్న వ్యక్తి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన క్షిపణి శాస్త్ర వేత్తగా ప్రఖ్యాతిగాంచారన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రసాద్ విద్యార్థులు సైన్స్ పై ఆశక్తి పెంచుకుని మంచి శాస్త్రవేత్తగా రాణించాలని సూచించారు. విశాఖపట్నం ఎన్.ఎస్.టి.ఎల్ అధికారి డాక్టర్ టివిఎస్ఎల్ సత్యవాణి ఆన్లైన్ ద్వారా భారత రక్షణ పరిశోధన అభివృద్ధి పై ప్రశగించారు . భారత రక్షణ మంత్రిత్వ శాలలోని రక్షణ పరిశోధన అభివృద్ధి విభాగం పరిధిలోనిదిగా పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా డిఆర్డిఓకు సంబంధించి దేశ వ్యాప్తంగా యాభై ఒకటి పరిశోధనా స్థానాలు ఉన్నట్లు తెలిపారు. క్షిపణులు ఏ విధంగా చేదించవచ్చో విద్యార్థులకు తెలిపారు. వివిధ క్షిపణుల పేర్లు తెలియజేసారు. ఈ ప్రశంగం అనంతరం విద్యార్థులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఉన్న బోటని మ్యూజియం, జువాలజీ , జియాలజీ, పుస్తక ప్రదర్శన, పరిశ్రమల ఎక్స్‌పో, వైజ్ఞానిక చలన చిత్రాలు, తిలకించారు. ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కన్వీసర్ ఆచార్య కె. శ్రీనివాసరావు, ఐ.ఐ.పి.ఇ డైరెక్టర్ ఆచార్య ప్రసాద్‌ను శాలువా మెమోంటో ఇచ్చి సన్మానించారు. కో కన్వీనర్, ఫార్మా ప్రిన్సిపాల్, ఆచార్య వై . రాజేంద్ర ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య కె .బసవయ్య, డాక్టర్ సిద్దయ్య, ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ క్రిష్ణమంజరి పవర్, జెడ్‌పి స్కూల్ పెందుర్తి , లిటిల్ పవర్ స్కూల్ పెందుర్తి, విశాఖ ఉమెన్స్ ప్రభుత్వ కళాశాల, నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు .

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Aditorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayan, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422